ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -28 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 13 జనవరి 2026

# ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం



సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష

పోలవరం ప్రాజెక్టులో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు: చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి

**అమరావతి,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**
పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి

### ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న

నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

అధికారుల తీరుపై మండిపడ్డ సీఎం






# జలవివాదాలకు రిట్ వద్దు


తెలంగాణ సర్కారుకు సుప్రీం షాక్

పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు

తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం

పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం

**ఢిల్లీ జనవరి 12 ఆంధ్ర ప్రగతి**
పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. మిగతా 2లో...



# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

నిర్ణీత సమయానికి నింగికెగిరిన పీఎస్ఎల్వీ-- సీ62

రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం

**శ్రీహరికోటజనవరి 12 ఆంధ్ర ప్రగతి**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-- సీ62 రాకెట్ నింగికెగిరింది.మిగతా 2లో...

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత

'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**
దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేమిగతా 2లో...






# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

మారనున్న పీఎంవో చిరునామా

రాయ్‌సీనా హిల్స్ వద్ద సిద్ధమైన ప్రధాని కొత్త కార్యాలయం

'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం

ఈ నెల 14 తర్వాత పీఎంవో తరలింపు ఉంటుందని అంచనా

స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి సౌత్ బ్లాక్ నుంచి మారనున్న పీఎంవో

మ్యూజియంగా మారనున్న ప్రస్తుత నార్త్, సౌత్ బ్లాక్‌లు

## ఉద్యోగులు కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుక

పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు నిధులు విడుదల



**అమరావతి,జనవరి 12 ఆంధ్ర ప్రగతి** :ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఏపీ సర్కార్ సంక్రాంతి కానుక ఇచ్చింది. డీఏ, వివిధ రకాల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. డీఏ, డీఆర్ ఎరియర్స్, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు రూ.2,653 కోట్ల నిధులు విడుదల చేసింది. మిగతా 2లో...

## యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది: జగన్

జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి)

కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన జగన్

ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వ్యాఖ్య

**అమరావతి,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**
జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలనుమిగతా 2లో...



## ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

14మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు

**అమరావతి,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఐఎఎస్‌లను బదిలీ చేసింది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్మిగతా 2లో...




# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

భారత క్రీడా రంగంలో భారీ సంస్కరణలు...

క్రీడా సంఘాల పాలనపై కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ

పాలకవర్గాల్లో కనీసం నలుగురు మాజీ క్రీడాకారులకు తప్పనిసరిగా చోటు

క్రీడాకారుల కోటాలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పన

ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా జాతీయ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్

ఆరు నెలల్లోగా కొత్త నిబంధనలకు అనుగుణంగా బై-లాస్ మార్చుకోవాలని ఆదేశం



# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

## మారనున్న పీఎంవో చిరునామా

**'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి 12 ఆంధ్ర ప్రగతి**



భారత ప్రధాని కార్యాలయం (పీఎంవో) చిరునామా త్వరలో మారనుంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అత్యాధునిక కార్యాలయ భవన సముదాయంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి 14 తర్వాత, మకర సంక్రాంతి అనంతరం ఆయన కొత్త కార్యాలయంలోకి ప్రవేశించవచ్చని ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచే పీఎంవో కార్యకలాపాలు సాగుతుండగా, 78 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ కార్యాలయం వేరే చోటుకు మారుతుండటం చారిత్రక ప్రాధాన్యం సంతరించుకుంది.రాయ్‌సీనా హిల్స్‌కు సమీపంలో, దారా షికో రోడ్డులో నిర్మించిన ఈ కొత్త భవన సముదాయానికి 'సేవా తీర్థ అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉన్నాయి. 'సేవా తీర్థ్-1'ను పీఎంవో కోసం, 'సేవా తీర్థ్-2'ను కేబినెట్ సెక్రటేరియట్ కోసం, 'సేవా తీర్థ్-3'ను జాతీయ భద్రతా మండలి కోసం కేటాయించారు. ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే కొత్త భవనంలోకి మారింది. ఇప్పుడు పీఎంవో కూడా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల రాకెట్‌తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ -- సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

# యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది: జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన అన్నారు.ఈ పాలనలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమర్శించారు. ఇకనైనా మేల్కొని యువతకు అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

**ఢిల్లీ జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

భారత క్రీడా రంగ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ క్రీడా సమాఖ్యల (చీూదీం) పాలకవర్గాల్లో మాజీ క్రీడాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 'జాతీయ క్రీడా పాలన (జాతీయ క్రీడా సంస్థలు) నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 కింద ఈ కొత్త నియమాలను సోమవారం జారీ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ నిబంధనల ప్రకారం, ప్రతి జాతీయ క్రీడా సమాఖ్య జనరల్ బాడీలో 'అత్యుత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులు' (ూూవీం) కోటాలో కనీసం నలుగురికి చోటు కల్పించాలి. వీరిలో 50 శాతం, అంటే ఇద్దరు మహిళలు ఉండటం తప్పనిసరి. అదేవిధంగా, ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ కనీసం నలుగురు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని స్పష్టం చేశారు. క్రీడాకారుల ఎంపిక కోసం వారి విజయాల ఆధారంగా ఒలింపిక్స్ పతక విజేతల నుంచి జాతీయ స్థాయి విజేతల వరకు 10 అంచెల ప్రమాణాలను నిర్దేశించారు. ఈ కోటాలో స్థానం పొందాలంటే క్రీడాకారులకు కనీసం 25 ఏళ్ల వయసు ఉండాలి, వారు క్రీడల నుంచి రిటైర్ అయి కనీసం ఏడాది గడిచి ఉండాలి.క్రీడా సమాఖ్యల ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు 'జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ను ఏర్పాటు చేయనున్నారు. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలి జైలు శిక్ష పడిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి, కమిటీలలో సభ్యులుగా ఉండటానికి అనర్హులుగా ప్రకటించారు.ఈ నిబంధనలు అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలు తమ నియమావళి (బై-లాస్) సవరించుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక పరిస్థితుల్లో ఏదైనా సమాఖ్య దరఖాస్తు చేసుకుంటే, 12 నెలల పాటు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.

# ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

నుపుర్ అజయ్ కుమార్ నియమితులయ్యారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి,విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్,తిరుపతి జేసీ, తుడా వైఎస్ ఛైర్మన్‌గా ఆర్.గోవిందరావు, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్,

వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం అయ్యారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మ బదిలీ అయ్యారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియామకంజరగింది. ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ అయ్యారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ నియమితులయ్యారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోభిక, గిరిజన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగానియామకం జరిగింది. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ అయివిశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ నియామకం జరిగింది. తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ అయి, పల్నాడు జిల్లా జేసీగా వి.సంజనా సింహ నియామకం అయ్యారు.

# పెండింగ్ బిల్లుల క్లీయరెన్స్‌కు నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్స్ కోసం రూ.1,100 కోట్లు, పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవులకు రూ.110 కోట్లు, ఈఏపీ, నాబార్డ్, సాస్కి, సీఆర్ఐఎఫ్ పనులకు రూ.1,243 కోట్లు మంజూరు చేసింది. దీంతో మొత్తం 5.7 లక్షల మందికి లబ్ది చేకూరనుంది.

# జలవివాదాలకు రిట్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్ ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

### కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో



తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

### ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే్ ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.

తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

### సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ

అమరావతి,జనవరి 12:: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.

-----------

### హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్-2026 పోస్టర్ విడుదల



అంతర్జాతీయ హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్- 2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

---------------

### స్వామి వివేకానందకు సిఎం చంద్రబాబు నివాళి

అమరావతి,జనవరి 12:: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళి అర్పించారు. క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. యువతకు స్వామి ప్రేరణ అన్నారు.






# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# రంగ వల్లులతో సంక్రాంతి శోభ.

-విశ్వ హిందూ పరిషత్.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:**విశ్వ హిందూ పరిషత్ మాతృ శక్తి విభాగం – నంద్యాల వారి ఆధ్వర్యంలో ఈరోజు టేక్కే మార్కెట్ యార్డు నందు సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 92 మంది మహిళలు ముగ్గులు వేశారు. విజేతలైనటువంటి వారికి మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లెల్ల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు, కంభం సుధా రెడ్డి స్కూల్ అసిస్టెంట్ మరియు న్యాయ నిర్ణేతగా డాక్టర్ లలితా సరస్వతి – జిల్లా మాతృశక్తి సహ సంయోజిక, కంభం సుధారెడ్డి గారు వ్యవహరించారు. సఖి జువెలరీ అధినేత నరేంద్ర గారు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు.వినూత్నంగా మహిళలచే కోలాట నృత్య ప్రదర్శన అత్యద్భుతంగా నిర్వహించామని విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కాల్వ శేష సాయి మురళీధర్ రెడ్డి ,సిరిగిరి కృష్ణ, నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భరత్ కుమార్, పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ జిల్లా బాధ్యతల్లో మార్పు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:**
విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర స్థాయి సమావేశాల్లో భాగంగా కర్నూలు కె వీ సుబ్బారెడ్డి కాలేజీ లో 2 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో గతంలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న నంద్యాల చిన్న వెంకట సుబ్బయ్య ని జిల్లా నైతిక శిక్ష విభాగం ప్రముఖ్ గా , జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ గా ఉన్న భోగిరెడ్డి నాగిరెడ్డిని జిల్లా సహ కార్యదర్శిగా, జిల్లా బజరంగ్ దళ్ సహ సంయోజక్ గా ఉన్న కమతం రాజశేఖర్ రెడ్డి ని జిల్లా సంయోజక్ గా , బనగానపల్లె కు చెందిన గెలగాని గంగా భవానిని మాతృశక్తి జిల్లా సంయోజికగా, నంద్యాలకు చెందిన లలిత సరస్వతీ ని మాతృ శక్తి సహ సంయోజికగా నియమనించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన వారు రాష్ట్ర కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నంద్యాలలో లయన్స్ క్లబ్ జోనల్ సదస్సు.

**లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ నిజాముద్దీన్ అధ్యక్షతన నిర్వహణ.**

**సదస్సు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్.**

**సేవా నిరతి లయన్స్ క్లబ్ ల ప్రధాన లక్ష్యం: డాక్టర్ గెలివి సహదేవుడు. -సేవా కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి: డాక్టర్ రవి కృష్ణ.**






**ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి 11**
లయన్స్ క్లబ్ జిల్లా 316 జె లో ఐదవ జోన్ సదస్సు ఆదివారం నంద్యాలలో స్థానిక రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జోనల్ చైర్మన్ నిజాముద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ ల కౌన్సిల్ మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.జోన్ లో ఉన్న నంద్యాల,ఆదోని, బేతంచెర్ల,నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ లకు చెందిన అధ్యక్ష ,కార్యదర్శులు, కోశాధికారులు,వివిధ హోదాలలో బాధ్యతలు చేపట్టిన నాయకులు పాల్గొన్న ఈ సదస్సులో జోనల్ చైర్మన్ నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ లో ఉన్న అన్ని క్లబ్బులలో సేవా కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఇదేవిధంగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఏ.వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ సేవలు వివిధ రంగాలకు విస్తృతం చేయాలని అన్నారు.లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ పేదల కోసం వైద్య శిబిరాలు, దివ్యాంగుల సేవలు, విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహించి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. సదస్సులో భాగంగా "సేవా–నాయకత్వం" అన్న అంశంపై డాక్టర్ గెలివి సహదేవుడు, "సేవా కార్యక్రమాల రూపకల్పన – నిర్వహణ" అంశంపై డాక్టర్ రవి కృష్ణ, "లయన్స్ క్లబ్ ల సంస్థాగత పరిపాలన" విషయంపై బవిరి శెట్టి శ్రీకాంత్," అంతర్జాతీయ లయన్స్ పోర్టల్ లో సేవా కార్యక్రమాల నివేదిక ఇచ్చే విధానం" పై రవి ప్రకాష్,"అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఫౌండేషన్ విధివిధానాలు" గురించి పెసల శ్రీకాంత్ సభ్యులకు వివరించారు. పాల్గొన్న లయన్స్ క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు ఆయా క్లబ్ ల లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశులు నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, ఆడిటర్ వంకదారిగోపాలకృష్ణమూర్తి,ఎం.పీ.వి. రమణయ్య,కశెట్టి చంద్రశేఖర్, గోళ్ల సుదర్శనం శెట్టి , సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు ప్రశంసనీయం.!

**టిడిపి సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు.**

**రామచంద్ర రావు సౌజన్యంతో దివ్యాంగులకు నెలవారి మందుల పంపిణీ. -దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయి; డాక్టర్ రవి కృష్ణ.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:**
నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు 15 వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులను పంపిణీ చేశారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెదుర్ల రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని ప్రసంగించారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు నెలవారి మందులను కొనుగోలు చేసి గత 20 సంవత్సరాలుగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయని, నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో, పట్టణ ప్రముఖుల సహకారంతో గత 24 సంవత్సరాలుగా వేలాది దివ్యాంగులకు సహకారం అందించామన్నారు. ఇదే కార్యక్రమంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న సుష్మ వచ్చే నెలలో దివ్యాంగులకు నెలవారి మందుల కోసం 9 వేల రూపాయల విరాళాన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు సహకారం అందిస్తున్న వెదుర్ల రామచంద్రరావు,వర్ధంశెట్టి రాజారామ్,ఈరోజు విరాళం అందజేసిన సుష్మ లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా దివ్యాంగుల సంక్షేమ



సంఘం అధ్యక్షులు రమణయ్య,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్,దివ్యాంగుల ఉద్యోగుల విభాగం అధ్యక్షులు కిషోర్, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, బాలచంద్రుడు, సుష్మ , కార్యాలయ కార్యదర్శులు అలా మధు,వెంకటేశ్వర్లు, సూర్య పాల్గొన్నారు.

# సంఘమిత్ర కేంద్రానికి స్టీల్ ప్లేట్లు అందజేసిన లయన్స్ క్లబ్.

**స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నిర్వహణ.**

**నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో.**



**ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి 12:**సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంఘమిత్ర బాలుర ఆవాస గృహానికి నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 120 స్టీల్ ప్లేట్లు అందజేయడం జరిగింది. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి ,మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొని 10 రూపాయల విలువ చేసే 120 స్టీల్ ప్లేట్లు సంఘమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంక్ కు విరాళంగా అందజేయడం జరిగింది. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ సంఘమిత్ర సేవా కార్యక్రమాలను కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరు సుదర్శనం శెట్టి మనవడి వివాహ సందర్భంగా విరాళంగా ఇచ్చిన లక్ష రూపాయల తో ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ తరఫున పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని, ఫంక్షన్లకు స్టీల్ ప్లేట్లు ,గ్లాసులు ఉచితంగా వాడుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, కోశాధికారి అమిదేల జనార్ధన్, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి,సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు కోశాధికారి సముద్రాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు రమణయ్య గౌడ్ పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్ర కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ.

**నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ వ్యవస్థ, ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్షలపై సమీక్ష.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 12:**
అక్షరాస్యత సాధనలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్ లను సూచించారు. సోమవారం సాయంత్రం ఏపీ సచివాలయం నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమ పురోగతిపై ప్రిన్సిపల్ సెక్రటరీ వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ భాష గారితో కలిసి "అక్షరాంధ్ర" పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని ఎన్ఐసి వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారితో పాటు వయోజన విద్య నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ల సర్వే, లెర్నింగ్ సెంటర్ల నిర్వహణ, సెంటర్లలో బోధన జరుగుతున్న ఫోటోగ్రాఫ్‌లు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. అక్షరాస్యత సాధనలో ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణపై కూడా సూచనలు చేశారు.

# మస్జిద్ అల్ పుర్ ఖాన్ ఈద్గా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ.

**అందజేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:**నంద్యాల పట్టణం భీమవరం రోడ్డులోని మస్జిద్ అల్ పుర్ ఖాన్ ఈద్గా కు చెందిన పేద విద్యార్థులకు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నోటు పుస్తకాలను అందజేశారు. సోమవారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఈద్గా ప్రతినిధులకు ఫిరోజ్ ఈ పుస్తకాలను అప్పగించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ జనవరి ఒకటో తేదీన ఇచ్చిన పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బొకేలు వద్దు – పుస్తకాలు ముద్దు అనే నినాదంతో మంత్రి చేసిన సూచనకు నాయకులు, కార్యకర్తలు విశేషంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. నాయకులు అందజేసిన పెన్నులు, పుస్తకాలు, మరియు స్కూల్ బ్యాగులను నేడు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నామని ఫిరోజ్ వివరించారు. ఈ పుస్తకాలు విద్యార్థుల చదువుకు ఎంతో కొంత తోడ్పడతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉర్దూ డిఐ అస్మద్దీన్, ఖాదర్ కింగ్, ఈద్గా ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవాలయ అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వము వేతనాలు ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:**



దేవాదాయ శాఖతో సంబంధం లేకుండా ఉన్న గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ఉన్నటువంటి అర్చకులకు కనీస వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వము వెంటనే వారికి వేతనము ప్రకటించి దేవాదాయ శాఖ ద్వారా ఇవ్వాలి. బ్రహ్మ కాలంలో నిద్రలేచి అంటే తెల్లవారుజామున 3 గంటలకు లేచిన తర్వాత స్నానాలు చేసి కాలకృత్యాలు తీసుకుని దేవుని గుడిలో కానీ ఇంటిలో కానీ దీపారాధన చేసిన తర్వాత వచ్చే భక్తులకు అందరికీ పూజలు పునస్కారాలు చేస్తుంటారు వారు చెల్లించే డబ్బులు మరియు వారు తెచ్చిన తీర్థప్రసాదాలు తీసుకొని ఇంటికి వెళ్లి లేదా దేవాలయంలోనే ఎక్కువ మంది భక్తులు లేకుంటే టిఫిన్ మాదిరి చేస్తారు మరల మధ్యాహ్న వరకు ఉంటారు మధ్యాహ్నం నుండి గుడి మూసివేస్తే నాలుగు గంటలు లేదా ఐదు గంటలకు తెరిచిన తర్వాత దాదాపు రాత్రి 10 గంటల వరకు భక్తులకు సేవా కార్యక్రమాలు చేస్తారు. వారు చెల్లించే డబ్బులు తప్ప ఇతర ఆదాయాలు ఉండవు వారి కుటుంబంలో పిల్లలు చదువుకోవాలన్న ఫీజులు చెల్లించాలి ఇంటి బాడుగ కరెంటు బిల్లు పాల బిల్లు నిత్యావసర సరుకుల బిల్లులు చెల్లించాలి ఇవన్నీ కుటుంబాన్ని సమకూర్చే పరిస్థితిలో దేవాలయ అర్చకులు లేక అనేక ఇబ్బందులు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. మన నంద్యాల జిల్లాలో ఆ విధంగా అనేక దేవాలయాల్లో ఉన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విచారణ జరిపి వారందరికీ మసీదులు చర్చిలలో ఇమాములు మౌజన్లు పాస్టర్లు ఇస్తున్న విధంగా ఇవ్వాలని సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి కోరారు ప్రస్తుతం వారందరికీ ప్రభుత్వ ఇంటి స్థలము ఇంటి నిర్మాణం అయ్యే ఖర్చులు ప్రభుత్వం భరించి నిర్మించి ఇవ్వాలని కోరారు.

## సంక్రాంతి వేడుక లో పిండి వంటల తయారీ పోటీ నిర్వహణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:** నంద్యాల జిల్లా నంద్యాలలో క్రాంతి నగర్ నందు వెలసిన శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా యోగ మహిళ శిక్షకుల చేత శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. వంటల సందడి కార్యక్రమాన్ని శ్రీ రామచంద్ర మిషన్ మేనేజర్ డా.శ్రీనివాసులు ఆదేశాల మేరకు నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిసిప్టర్స్ : శ్రీమతి అనంతలక్ష్మి మరియు వారి మిత్రబృందం, అలాగే యోగా – మాస్టర్ ఆశ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

ఈ పోటీలో తయారు చేసిన విధానాన్ని ఎక్కువ పోషకాలు ఉన్నటువంటి ఫలితాలు అక్కడికి విచ్చేసినటువంటి జడ్జెస్ ద్వారా ఇక పోటీ నందు నెగ్గినటువంటి వ్యక్తులకు ప్రధమ మరియు ద్వితీయ తృతీయ బహుమానాలు అందజేయడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమాలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైజ్ కింద బహుమానాలు అందరికీ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమం అందరినీ – ఇట్లే ఆకట్టుకుంది. అందరి వంటలు చాలా చక్కగా అద్భుతంగా పోషక విలువలు ఉన్నటువంటి పిండితో వివిధ రుచులు ఊరించే లడ్డు కొర్ర లడ్డు రాగి లడ్డు ఇలా చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ యొక్క పోటీ ప్రదర్శనలో అందరూ జడ్జెస్ ద్వారా ప్రశంసలు పొందటం గమనార్హం. ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా శ్రీమతి అనంతలక్ష్మి మరియు ఆశ పాల్గొన్నారు. చక్కటి బహుమానాలతో ప్రధమ మరియు ద్వితీయ తృతీయ బహుమానాలు శ్రీ అనంతలక్ష్మి, మరియు ఆశ, గోపాల్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి చేతులు మీదుగా అందరికీ బహుమతులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొనడం గమనార్హం.

# సంక్రాంతి సందర్భంగా కేవలం ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు

**- ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక కార్యకర్త గోళ్ళ రాజేష్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:** పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సంఘమిత్ర బాలుర గృహం ప్రక్కన సలీం నగర్ వెళ్ళే మార్గ మధ్యలో ఏర్పాటు చేసిన పేద ప్రజల కోసం పేదల పెద్దన్నలా గోళ్ల రాజేష్ ఒక రూపాయికే పుల్కాలు,కర్రీ తో పాటు ఒక్క రూపాయికే వెజిటేబుల్ పలావ్,కర్రి ప్రజలకు నిరంతరాయంగా అందిస్తున్నారు. ఈరోజు సంక్రాంతి పండుగ సందర్భంగా కేవలం ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టేక్కే మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు బీ.సి.హుస్సేన్ సాహెబ్ ప్రజలకు రొట్టె పప్పు ను అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బీ.సి. చిన్న హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేద ప్రజలందరికీ నిజంగానే పేదల పెద్దన్నగా ప్రజలందరికీ ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు, ఆర్థిక సహకారాలు మరోవైపు కౌలు రైతులకు ఆర్థికంగా ఆదుకున్నారని, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 2000 రూపాయలు ప్రకారం రెండు విడుతలు అందించడం చాలా గొప్ప కార్యక్రమం అని నిరుద్యోగ యువతకు ఆత్మ సైన్యాన్ని అందించి ప్రతినెల 2000 రూపాయలు అందించడం చాలా గొప్ప అభినందించ దగ్గా కార్యక్రమాలని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ ని ఉపాధ్యాయులు చిన్న హుస్సేన్ సాహెబ్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని గౌళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల నిర్వాహకులు ఏపిడబ్ల్యూజే నంద్యాల ఉపాధ్యక్షులు సీనియర్ రిపోర్టర్



నూర్ భాష మాట్లాడుతూ నిజంగానే నంద్యాల ప్రజలకు గోళ్ళ రాజేష్ అన్న చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల వల్ల ప్రజలు గోళ్ళ రాజేష్ పై చాలా ప్రేమ అభిమానాలు కురిపిస్తున్నారని గోళ్ళ రాజేష్ పై ప్రశంసలు,అభినందనలు అందిస్తున్నారని వారిని ఆశీదిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహకులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు తనది పూర్వజన్మ సుకృతం అని ఇలాంటి సేవా కార్యక్రమాలు తన ద్వారా ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తున్న గోళ్ళ రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ భగవంతుడు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోళ్ళ రాజేష్ పై భగవంతుని ఆశీర్వచనాలు ఎల్లకాలం ఉండాలని అలాంటివారు ఎల్లకాలం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు ఇలాంటి సేవ తత్పరులైన గోళ్ళ రాజేష్ పై ప్రజలు చూపిస్తున్న ఆధరభిమానాలు ఎల్ల కలం ఇలాగే ప్రేమనందించాలని గోళ్ళ రాజేష్ ప్రజలకు మరెన్నో సేవ కార్యక్రమాలు చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# గిరిజనులంతా ఐకమత్యంగా ముందుకు సాగాలి..!

**తాండవాసులకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించాలి.**

**తల్లిదండ్రులు తమ పిల్లలను పని బాట వదిలేసి బడిబాటకు పంపాలి.**

**యువత కు వ్యసనాలకు పోకుండా కాపాడవలసిన బాధ్యత సంఘం నాయకులపై ఉంది.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:**

నంద్యాల జిల్లా లో నూతనంగా ఏర్పడినటువంటి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రమాణ స్వీకారం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.

నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా. డి తిరుమల నాయక్ ప్రధాన కార్యదర్శిగా విక్రమ్ సింహ నాయక్ ట్రెజరీగా, టీచర్ కేశవ నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్, కార్యదర్శి నారాయణ నాయక్, తావు నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హాతి నాయక్. బిలావత్ శంకర్ నాయక్, నారాయణ నాయక్ డాక్టర్ వెంకటస్వామి డాక్టర్ కాంతారావు నాయక్ బి పుల్లన్న నాయక్, జె .కృష్ణ నాయక్, స్వామి నాయక్ గిలు నాయక్. తిరుపాల్ నాయక్, ఏఈ. రాం బాలాజీ నాయక్,రాజు నాయక్ రవి నాయక్, విజయ్ నాయక్ చంద్ర నాయక్ ,బాలు నాయక్ శంకరా నాయక్ జానా నాయక్ తదితరులు మాట్లాడుతూ..

తండాలో ఉన్న యువతకు ఉన్నంత చదువులు చదివించడానికి సంఘ నాయకులు కృషి చేయాలని, యువకులు వ్యసనాలకు పోకుండా కాపాడాల్సిన బాధ్యత వివిధ సంఘ నాయకుల పై ఎంతైనా ఉందని వారిని చదువు మార్గంలోనే నడిపించాలని అప్పుడే జాతి ముందుకు వస్తుందని ఒకరి నుండి ఒకరు సహాయ సహకారాలు పొందుతూ ముందుకు సాగాలని ఒకరికి సమస్య వస్తే అందరూ ఒకటై న్యాయబద్ధమైన సమస్యల కోసం పోరాడాలని వారన్నారు.

తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎలా చదువుతున్నారు వారి ప్రవర్తనలు కూడా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని వారినిఅభివృద్ధి బాటలో నడిపించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని పెద్దల పట్ల ప్రేమ గౌరవం ఉండాలని వారన్నారు. రాజకీయాలు చేయవలసిన సమయం వచ్చినప్పుడు తాత్కాలికంగా మాత్రమే రాజకీయాలు చేయాలని ఆ తర్వాత అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా చదువుకునే ఉద్యోగాలు రాని వారికి వారి యొక్క నైపుణ్యాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఎంతైనా ఉందన్నారు.ఏ ప్రభుత్వాలు వచ్చిన గిరిజనులను భయభ్రాంతులను గురి చేయడమే సరైన పద్ధతి కాదని 1956 కేంద్ర ప్రభుత్వం కొన్ని అడవి జాతులు చదివినటువంటి వారిని ఎస్టీ జాబితాలో చేర్చారని. వారి యొక్క స్థితిగతులు గమనించి వారు ఇంకా పట్టణానికి దూరంగానే జీవం సాగిస్తున్నారు సమాజానికి దగ్గర కావాలని ఆలోచనతో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ వారికి కొంత రిజర్వేషన్ కేటాయించిందని ఇప్పుడిప్పుడే సమాజానికి దగ్గరవుతున్న గిరిజనులకు ఏ ప్రభుత్వ వచ్చిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న ఆలోచన రావడం వారిని



భయభ్రాంతులను గురి చేస్తున్నారని,

అప్పట్లోనే వివిధ రాష్ట్రాలలో వారి యొక్క స్థితిగతులను బట్టి రిజర్వేషన్ కేటాయించారని ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో గిరిజనులను పరిస్థితులను గమనించి వారి కి ఎస్టీలుగా గుర్తించారని ఉన్నారు.

వాల్మీకులు ఇప్పటికే రాష్ట్రంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు మంత్రులు జడ్పిటిసిలు అనేకమంది అనేక హెూదాలో ఉన్నారని కానీ గిరిజనులు వాల్మీకి సోదరులతో పోల్చుకుంటే వన్ పర్సెంట్ కూడా వివిధ పదవుల్లో లేరనిరాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించండి.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 183 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 328 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి, 12:**

ప్రజా వినతులను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించిన 183 దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా వినతుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి వాటిని త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్జీలు పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నిర్ణీత గడువులోగా అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అర్జీల పరిష్కార విషయంలో ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని సదరు విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అర్జీదారులకు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారణ దిశగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా రీఓపెన్ అర్జీలను సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి విషయాన్ని పూర్తిగా తెలుసుకొని అర్జీని పరిష్కరిస్తామన్న నమ్మకాన్ని వారికి కలిగించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా స్వీకరించిన 183 అర్జీలలో అడంగల్ సవరణకు సంబంధించి 52, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి 47, అసైన్డ్ మరియు భూ ఆక్రమణకు సంబంధించి 32, రెవెన్యూ-కోర్టు విచారణలకు సంబంధించి 16, సర్వే/రీసర్వేకు సంబంధించిన సమస్యలు 31, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 5 దరఖాస్తులు, అందాయన్నారు.మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన స్మశానవాటికలో కంపచెట్లతో నిండిపోవడంతో పాటు మధ్యలో వాగు ఉండడం వల్ల స్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని అందుకు వాటిని తొలగించి వంతెన నిర్మించగలరని డిఆర్ఓ అర్జీ సమర్పించారు.

మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన రహమత్ బీ తన భర్త అనారోగ్యంతో మరణించినందువల్ల వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. కొలిమిగుండ్ల మండలం, తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన తిరుమలగారి కొండయ్యకు గ్రామంలో సర్వే నెం.234/2లో 0.50 ఎకరాలు ఎన్హెచ్ రహదారికి పోవడం జరిగిందని అందుకు సంబంధించిన నష్టపరిహారాన్ని ఇప్పించగలరిని డిఆర్ఓకు దరఖాస్తు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 328 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా ముగిసిన జేఎన్టీయూఏ క్రీడలు..!

**-ఆల్ రౌండ్ ఛాంపియన్ కైవసం చేసుకున్న ఆర్జీఎం.**





**ఆంధ్ర ప్రగతి పాణ్యం, జనవరి, 12:**

మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 13వ జేఎన్టీయూఏ అంతర కళాశాలల క్రీడలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ క్రీడల్లో ఆల్ రౌండ్ ఛాంపియన్ ను ఆర్ జీ ఎం కళాశాల కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జయ చంద్ర ప్రసాద్ తెలిపారు. పురుషుల విభాగంలో ఫుట్బాల్లో ఆర్జీఎం విన్నర్ గా, తిరుపతి ఎస్ వి ఈ సి రన్నర్గా నిలిచాయి. బాస్కెట్బాల్ లో ఎన్.బి.కె.ఆర్ విన్నర్, ఆర్ జి యం రన్నర్, బాల్ బ్యాడ్మింటన్ శాంతిరం ఇంజనీరింగ్ కళాశాల విన్నర్, ఎన్.బి.కె.ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ జె ఎన్ టి యు అనంతపురం, యెన్ బి కే ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ డబుల్ జేఎన్టీయూఏ అనంతపురం విన్నర్, ఎన్బికెఆర్,, వాకాడు రన్నర్, హ్యాండ్ బాల్ జేఎన్టీయూ పులివెందుల విన్నర్ ఆర్ జి యం రన్నర్, కబడ్డీ ఆర్జీఎం విన్నర్, ఎన్బికెఆర్ తిరుపతి రన్నర్, బ్యాడ్మింటన్ సింగల్ ఏసిఈఎం ఆదిత్య మదనపల్లి విన్నర్, ఎస్ వి సి ఈ టి చిత్తూరు రన్నర్, బ్యాడ్మింటన్ డబుల్స్ పిబిఆర్ విశ్వోదయ కావలి విన్నర్, ఎస్ వి సి ఈ టి చిత్తూర్ రన్నర్, వాలీబాల్ పిబిఆర్ కావలి విన్నర్, విశ్వం మదనపల్లి రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు మహిళా విభాగంలో వాలీబాల్ ఎస్ వి సి ఈ టి తిరుపతి విన్నర్ , జేఎన్టీయూఏ అనంతపురం రన్నర్, బాల్ బ్యాడ్మింటన్ ఎన్.బి.కె.ఆర్ తిరుపతి విన్నర్, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల రన్నర్, బాస్కెట్బాల్ ఆర్ జి యం విన్నర్, పివిఆర్ కావలి రన్నర్, త్రోబాల్ ఆర్జిఎం విన్నర్, జేఎన్టీయూ తిరుపతి రన్నర్, రగ్బీ ఆర్ జి యం విన్నర్, ఎన్.బి.కె.ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ సింగల్ విన్నర్ జేఎన్టీయూఏ అనంతపురం, ఎన్బికేఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ డబుల్ జేఎన్టీయూఏ విన్నర్, గీతాంజలి నెల్లూరు రన్నర్, బ్యాడ్మింటన్ సింగల్ జి పి ఆర్ కర్నూల్ విన్నర్, కే యం యం ఐ టి తిరుపతి రన్నర్, బ్యాడ్మింటన్ డబుల్ ఎస్ వి ఈ సి తిరుపతి, జేఎన్టీయూఏ రన్నర్, హ్యాండ్ బాల్ ఆర్జియం విన్నర్, ఎన్బికెఆర్ తిరుపతి రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు జేఎన్టీయూఏ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ నారాయణరెడ్డి, ఆర్ జి యం ప్రిన్సిపల్ డాక్టర్ జయ చంద్ర ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ చేతులమీదుగా షీల్డులు, పతకాలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ నిర్వాహకులు రవిశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, పీడీలు వెంకటేష్, చంద్రారెడ్డి వివిధ కళాశాలల పిఈటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల15 నుంచి యాగంటి
# శ్రీ ఉమామహేశ్వరస్వామి పార్వేట.

**మహాశివరాత్రి కళ్యాణోత్సవంకు ఆహ్వానిస్తూ 4 గ్రామాల్లో పార్వేట ఉత్సవసంబరం.**

**తమ ఇంటి ఆడబిడ్డకు అడుగునా స్వాగతం పలకనున్న గ్రామస్తులు.**





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె/ యాగంటి జనవరి 12:** ఎర్రమల కొండల్లో పర్వతసానువుల మధ్య వెలసి గర్భాలయంలో నిత్యమూ విశేష అలంకారాలతో, అభిషేకాలతో పూజలందుకునే శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల రూపంలో గురువారం కొండదిగి రానున్నారు. మాఘ మాసంలో మహా శివరాత్రి పండుగ రోజున జరిగే తమ కల్యాణం తిలకించేందుకు తమను నిత్యము ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాదుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామ ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతియేటా సంక్రాంతి పండుగ రోజున పార్వేట పేరిట కొండదిగి పల్లకోత్సవంలో ఆయా గ్రామాలకు వెళ్లడం అనాదిగా వస్తోన్న సంప్రదాయం. తమ వివాహ వేడుకలకు అదిదంపతులు ప్రజలను నేరుగా కలిసి రారండోయ్ మా పెళ్ళివేడుకలకు అంటూ ఆహ్వానిస్తూ స్వయంగా కొండదిగి రావడాన్ని ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తారు. అలాగే గ్రామస్తులు కూడా జగన్మాత ఉమాదేవిని సాక్షాత్తు తమ ఇంటి అడపడుచుగా భావిస్తూ పార్వేటగా పల్లకిలో వచ్చే అదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వేడుకగా జరుపుకొంటారు. మకర సంక్రాంతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంభూగా విగ్రహరూపంలో వెలసిన ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేకఅభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను విశేష అలంకరణచేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆలయ వెలుపల ప్రత్యేకంగా సిద్ధంచేసిన పూల పల్లకిలో కొలువుంచుతారు.


అలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం దేవస్థానం ఈవో,ఆలయ సిబ్బంది ,యాగంటి ఆయకట్టు గ్రామాల ప్రజలు, భక్తులు పల్లకిని ఓంకారనాదాలు మిన్నంటగా మంగళవాయిద్యాలతో కొండపై నుంచి కిందకుతీసుకవచ్చి ఆయకట్టు గ్రామాల్లో రెండు రోజులపాటు గ్రామోత్సవం నిర్వహిస్తారు. గ్రామాల్లో పార్వేట ముగిశాక ఉత్సవమూర్తుల పల్లకి మళ్ళీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో రెండురోజుల పార్వేట కార్యక్రమం ముగుస్తుంది. గ్రామాల్లో స్వామి పల్లకి రాగానే ఆయా గ్రామాల ప్రజలు పల్లకిలో కొలువైన అదిదంపతులకు పూజలు చేసి మొక్కులు సమర్పించుకుని ఎంతో వేడుకగా సంబరాలు చేసుకుంటారు.

# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి
# సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మించాలి.

**శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ.**

**ఆలయ కార్యనిర్వహణ అధికారి యం. రామక్రిష్ణ.**






**ఆంధ్ర ప్రగతి పాణ్యం/ కొత్తూరు జనవరి 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం గా గుర్తింపు పొందిన కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మించాలని దేవస్థానం ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ కోరారు. నలుగు దిక్కుల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ దేవస్థానానికి వస్తున్న నేపథ్యంలో రైల్వే స్టేషన్ అందుబాటులో ఉంటే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు సురేష్ శర్మ మాట్లాడుతూ..ప్రతి మంగళవారం,ఆదివారం ప్రత్యేక పూజలు,సేవల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు కొత్తూరు శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి వస్తూ ఉంటారని అన్నారు.ప్రస్తుతం రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండడంతో భక్తులు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో ఉన్న మంత్రులు ఎంపీలు భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భక్తుల రాకపోకలు మరింత పెరిగి. ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ..కొత్తూరు శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం శాంతియుత వాతావరణం లో విశిష్టమైన ఆధ్యాత్మిక సాంప్రదాయాలతో భక్తులను ఆకర్షిస్తున్న క్షేత్రంమని తెలిపారు.భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక వసతులు మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని చెప్పారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు జరిగితే వృద్ధులు మహిళలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులకు కూడా విశిష్టమైన ఆధ్యాత్మిక కేంద్రమని.శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనంతో భక్తులు మానసిక ప్రశాంతత పొందుతారని భక్తులు పేర్కొన్నారు.రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ చేరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని పలువురు భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.భక్తుల సౌకర్యార్థం రవాణా వసతులు మెరుగుదళతోపాటు కొత్తూరు శ్రీవల్లి దేవస్థానం మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోవాలని దేవస్థానం నిర్వాహకులు, ప్రధాన అర్చకులు కంపముల సురేష్ శర్మ,ఈవో ఎం రామకృష్ణ,గ్రామ పెద్దలు అదేవిధంగా గ్రామ ప్రజలు భక్తులు తదితరులు కోరుతున్నారు.

# 19 నుంచి 31 వరకూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయం -పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి,**జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయమని పశు సంవర్ధకశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టరు, కరపత్రాలను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు, గో జాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, ఆశిల్ జాతి కోళు ల్ల మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధక రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1.08 కోట్ల ఆవులు, గేదెలు, 2.31 కోట్ల గొర్రెలు, మేకలు, 10.78 కోట్ల కోళ్లు ఉన్నట్లు తెలిపారు. గతేడాది 13,257 గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశుఆరోగ్య శిబిరాల్లో 10.48 లక్షల పశువులకు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ టి దామోదరనాయుడు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిగోపాల్, అసిస్టెంట్ సర్జన్ మురళీమోహన్ తదితరులు పాల్గన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించండి....
# సురక్షితంగా గమ్యం చేరండి.


**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాష.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జనవరి 12:** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ×ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి సూచనలతో ఈరోజు సాయంత్రం నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా గారు వారి సిబ్బందితో కలిసి చాపిరేవుల టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు రోడ్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వారికి హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు, మైనర్ డ్రైవింగ్ మానుకోవాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# పేదింటి మహిళల అభివృద్దే
# శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ లక్ష్యం.!

**శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:** పేదింటి మహిళల అభివృద్దే శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా అనేక అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా నిరంతరంగా పేదింటి మహిళల సాధికారతకు అభివృదికి తోడ్పాటు అందిస్తూ బ్యాంక్ ద్వార ఋణాలను అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఆదివారం నంద్యాల పట్టణం శిల్పా సేవా సమితి కార్యాలయం ఆవరణంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార 161 మంది మహిళలకు 25లక్షల 67వేల రూపాయల విలువగల రుణాలను చెక్కుల రూపేణా బ్యాంక్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో దిగ్విజయంగా గత 15 సంవత్సరాలుగా పేదింటి మహిళల అభివృద్దే లక్ష్యంగా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తున్నామని తెలిపారు. స్వలాభం లేకుండా నిస్వార్థంగా మహిళల అభ్యున్నతిని కాంక్షించి నిర్వహిస్తున్నామని అన్నారు. ఒకరికోసం అందరూ, అందరికోసం ప్రతి ఒక్కరు పరస్పర సహకారం అందిస్తూ శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ సేవలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించాలని తెలిపారు. మంచి చేసే వారు నాయకులు ఐతే అందరికి మంచి చేకూరుతుంది పేర్కొన్నారు. కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పా సేవాసమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్టంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్గా పెద్దకడుబూరు.




**ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 12:** పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించింది. 2025 వ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తమ పోలీసు స్టేషన్ గా కర్నూలు జిల్లా లోని పెద్దకడుబూరు పోలీసుస్టేషన్ గా ప్రకటించారు. ఈ సంధర్భంగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును విజయవాడ మంగళగిరిలో ఏపీ హెడ్‌క్వార్టర్‌లో రాష్ట్ర డీజీపీ హారిష్ కుమార్ గుప్తా ఐపియస్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.అవార్డు పొందిన సందర్భంగా ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసులను కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ఏ. మంజునాథ్, పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఉన్నారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జిల్లా పోలీస్‌శాఖకు గర్వకారణమని డీఐజీ కర్నూలు ఇంచార్జ్ ఎస్పి కొనియాడారు.వీరిని అభినందించారు.

# మాజీ సిఎం రోశయ్య సతీమణి కన్నుమూత

**సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు**

హైదరాబాద్,**జనవరి 12 ఆంధ్ర ప్రగతి**




దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్దాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది.శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు. రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ.. శివలక్ష్మి తెర వెనకే ఉంటూ కుటుంబాన్ని చక్కదిద్దేవారని బంధుమిత్రులు చెబుతున్నారు.

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

**జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం.

సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచరిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ



రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి.

సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.

అయితే ఈ లింక్ ప్రాజెక్టను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

----------

# భారత్ మాకు నిజమైన భాగస్వామి

### నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే -అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు



జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

# కోనసీమలో సంక్రాంతి సంబరాలు

### రసవత్తరంగా పడవ పోటీలు



**కోనసీమజనవరి 12 ఆంధ్ర ప్రగతి**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు. ఇకపోతే గుంటూరు నగరంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పోటీలు నిర్వహించారు. మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.50 వేల చొప్పున బహుమతులు అందించారు. అనంతరం కోడిపందేలు నిర్వహించగా.. రాంబాబు, రోజా కోడి పుంజులను బరిలోకి వదిలారు. తాను ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నానని, గతంలో సత్తెనపల్లిలోనూ ఈ పోటీలు జరిగినట్లు అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్రంలో రాంబాబు అంటే సంక్రాంతి.. సంక్రాంతి అంటే రాంబాబు అంటూ అంబటికి రోజా కితాబిచ్చారు.

# మకర సంక్రాంతిపైనా వివాదం

### సంక్రమణం 14ననే అంటున్న కొందరు

**తిరుమల,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది.

మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. అదీకాక చాంద్రమానం ప్రకారం ఏడాదిలో దాదాపు అన్ని పండగలు జరుపుకుంటాం. కానీ సౌరమానం ఆధారంగా సంక్రాంతిని జరుపుకుంటాం. ఇంకా చెప్పాలంటే.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర ఘడియలనే మకర సంక్రాంతిగా అంతా పరిగణిస్తారు. ఈ ఏడాది 14వ తేదీన పవిత్ర స్నానాలు, దానధర్మాలు, సూర్య ఆరాధన చేయాలని పండితులు స్పష్టం చేస్తున్నారు.

కొన్ని సంప్రదాయ పంచాంగాలు సూర్యోదయం



ఆధారంగా నియమాలను అనుసరిస్తాయి. సూర్యుడు సాయంత్రం చాలా ఆలస్యంగా లేదా సూర్యాస్తమయం తర్వాత మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. దాంతో పండగ మరుసటి రోజు జరుపుకుంటారు. కానీ ఈ ఏడాది జనవరి 14వ తేదీ మధ్యాహ్నమే ఈ మార్పు జరుగుతుంది. దాంతో ఈ పండగ బుధవారం అంటే.. జనవరి 14వ తేదీనే జరుపుకోవాలని అంటున్నారు.

దీని ప్రకారం మకర సంక్రాంతి వేడుకలకు జనవరి 14వ తేదీగా నిర్ణయించారు. ఆరోజు మధ్యాహ్నం 3.13 గంటలకు సంక్రాంతి ముహూర్తం వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ రోజే పండగ జరుపుకోవాలని,. అంటే జనవరి 15వ తేదీ కాదన్నది సుస్పష్టం. అయితే ఇప్పటికే మకరసంక్రాంతి 15గా నిర్ణయించారు. ప్రభుత్వం కూడా అదేరోజు సెలవుగా పరిగణించింది. మకర సంక్రాంతి వేళ.. సూర్యుడు దక్షిణాయణం ముగించుకుని.. ఉత్తరాయణం దిశగా ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్య భగవానుడి ప్రయాణ మార్పు ఆశ, కాంతి, సానుకూల శక్తిని తెస్తుందని అంతా ప్రగాఢంగా విశ్వసిస్తారు.ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు సూర్యుడిని పూజిస్తారు. పేదవారికి వస్త్రాలు దానం చేస్తారు. తమిళనాడులో పొంగల్‌గా ఈ పండగను జరుపుకుంటారు. ఇది అనేక రోజుల పంట పండగా వారు భావిస్తారు.అసోంలో మాఘ్ బిహుగా జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్లో: పౌష్ పర్బన్ అని ఈ పండగను పిలుస్తారు. అయితే ఈ పండగ పేర్లు, ఆచారాలు భిన్నంగా ఉన్నప్పటికీ అన్ని వేడుకలు పంట శ్రేయస్సుతోపాటు కృతజ్ఞతతో ముడిపడి ఉంటాయి.

# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

### బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం




**కోల్‌కతా,జనవరి 12 ఆంధ్ర ప్రగతి** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# సార్లంక గ్రామంలో అగ్నికి 40 పూరిగుడిసెలు దగ్ధం

**కాకినాడ,జనవరి 12 ఆంధ్ర ప్రగతి**

కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి మండలంలోని ఉప ప్రణాళిక ప్రాంతమైన సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదంలో 40 పూరిళ్లు తగులబడ్డాయి. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.సార్ లంక గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పందించారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన దుస్తులు, ఆహారం, టార్పిలైట్లను అందించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 13 జనవరి 2026

# బ్యాటింగ్ శైలిని పూర్తిగా మార్చేసుకున్న కోహ్లీ



క్రికెట్ ప్రపంచంలో విరాట్ కోహ్లీ ఒక రన్ మెషీన్. గత దశాబ్ద కాలంగా అతను క్రీజులో ఉన్నాడంటే స్కోరు బోర్డు పరుగులెడుతుందని ఫ్యాన్స్‌కు నమ్మకం. అయితే నిన్నటి వరకు మనం చూసిన కోహ్లీ వేరు, ఇప్పుడు చూస్తున్న కోహ్లీ వేరు. సాధారణంగా విరాట్ క్రీజులోకి రాగానే కొంచెం సమయం తీసుకుని, సెటిల్ అయ్యాక గేర్ మారుస్తుంటాడు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఆడిన తీరు చూస్తే, కోహ్లీ తన బ్యాటింగ్ ఫిలాసఫీని పూర్తిగా మార్చేసుకున్నాడని అర్థమవుతోంది. వడోదరలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఫస్ట్ మూడు బంతుల్లోనే బౌండరీ బాదేశాడు. రాయ్‌పుర్, రాంచీ మ్యాచ్‌ల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. బౌలర్ ఎవరైనా సరే, క్రీజులోకి రాగానే తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నాడు. గతంలో ఇన్నింగ్స్‌ను హోల్డ్ చేసే యాంకర్ రోల్ పోషించిన విరాట్ ఇప్పుడు మాత్రం ఎదురుదాడితో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అనవసరంగా వెయిట్ చేయకుండా మన స్ట్రెంగ్త్ మీద నమ్మకంతో కౌంటర్ ఎటాక్ చేయాలి అని కోహ్లీ స్వయంగా తన కొత్త ఫార్ములాను బయటపెట్టాడు.విరాట్ కోహ్లీ ఇప్పుడు ఏ రికార్డు కోసమో లేక తనని తాను నిరూపించుకోవడానికో ఆడటం లేదు. అన్నీ సాధించాక వచ్చే ఒక రకమైన స్వేచ్ఛ అతని బ్యాటింగ్ లో కనిపిస్తోంది. టెస్ట్, టీ20 రిటైర్మెంట్ తర్వాత వన్డేలలో మళ్ళీ స్ట్రాంగ్ రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, తనలోని పాత ప్యాషన్‌ను వెతుక్కుంటున్నట్లు కనిపిస్తోంది. గణాంకాలు చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. అక్టోబర్ నుంచి ఆడిన ఏడు మ్యాచుల్లో విరాట్ 106 స్ట్రైక్ రేట్‌తో 469 పరుగులు చేశాడు. ఇది అతని కెరీర్ యావరేజ్ స్ట్రైక్ రేట్ (93.7) కంటే చాలా ఎక్కువ. రికార్డుల భారం దింపేసి ఆడుతుండటం వల్లే ఈ అద్భుతమైన ఫామ్ సాధ్యమవుతోంది.కోహ్లీ ప్రస్తుత బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే కెప్టెన్ రోహిత్ శర్మ పద్ధతి గుర్తొస్తుంది. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 వరల్డ్ కప్‌లలో రోహిత్ కూడా ఇదే తరహా అగ్రెసివ్ మైండ్ సెట్‌తో ఆడి సక్సెస్ అయ్యాడు. వ్యక్తిగత రికార్డుల కంటే టీమ్‌కి మంచి ఆరంభం ఇవ్వడమే లక్ష్యంగా రోహిత్ బ్యాట్ ఝులిపించాడు. ఇప్పుడు విరాట్ కూడా అదే బాటలో నడుస్తున్నాడు. నెంబర్ 3 లో బ్యాటింగ్‌కి వచ్చే కోహ్లీ, బౌలర్లు సెటిల్ అవ్వకముందే వారి లయను దెబ్బతీస్తూ టీమ్ ఇండియాను సేఫ్ జోన్‌లో కూర్చోబెడుతున్నాడు.విరాట్‌లో వచ్చిన ఈ మార్పు కేవలం బ్యాటింగ్‌లోనే కాదు, తన ఆలోచనా విధానంలో కూడా కనిపిస్తోంది. "నేను ఇప్పుడు మైలురాళ్ల గురించి ఆలోచించడం లేదు, టీమ్‌ని కంఫర్టబుల్ పొజిషన్‌లో ఉంచడమే నా గోలు అని అతను ఓ క్లారిటీ ఇచ్చేశాడు. టెక్నిక్‌లో మార్పులు కంటే మెంటల్‌గా అతను ఎంత స్ట్రాంగ్‌గా ఉన్నాడనేది అర్థమవుతుంది. మెల్లగా ఆడుతూ వికెట్ ఇచ్చుకునే కంటే, తన బలాన్ని నమ్ముకుని అటాక్ చేయడం మంచిదని అతను భావిస్తున్నాడు. ఈ క్లారిటీయే అతన్ని క్రికెట్‌లో మళ్లీ తిరుగులేని వీరుడిగా మారుస్తోంది. వడోదర, రాయ్‌పుర్‌లలో కోహ్లీ కొట్టిన బౌండరీలు కేవలం రన్స్ మాత్రమే కాదు, ప్రత్యర్థులకు అతను ఇస్తున్న హెచ్చరికలు. తన ఆటను మార్చుకుంటూ మోడరన్ క్రికెట్ డిమాండ్స్‌కి తగ్గట్టుగా అతను అప్డేట్ అవుతున్నాడు. వయసు పెరుగుతున్నా తన ఫిట్‌నెస్, ఆకలి ఏమాత్రం తగ్గలేదని విరాట్ నిరూపిస్తున్నాడు. కెరీర్ చివరి దశలో ఉన్నా కూడా ఇంతటి ఎనర్జీతో, భయం లేకుండా ఆడటం నిజంగా గ్రేట్ అని చెప్పాలి. కింగ్ కోహ్లీ ఇదే జోరు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో టీమ్ ఇండియా మరిన్ని విజయాలను అందుకోవడం ఖాయం.

# వైభవ్ సూర్యవంశీ దెబ్బకు కోహ్లీ, గిల్ రికార్డులు బద్దలు



భారత క్రికెట్‌లో మరో అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దిగ్గజాల దృష్టిని ఆకర్షిస్తున్నాడు బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ. ప్రస్తుతం జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లలో పరుగుల వరద పారిస్తున్న ఈ యువ ఆటగాడు, త్వరలో జరగనున్న యూ19 వరల్డ్ కప్ 2026లో టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పేరిట ఉన్న భారీ రికార్డులను తుడిచిపెట్టేందుకు సిద్ధమయ్యాడు. యూత్ వన్డే కెరీర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో వైభవ్ వేగంగా దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచ్‌ల్లోనే 973 పరుగులు సాధించాడు. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో మొత్తం 978 పరుగులు చేశాడు. అంటే, వైభవ్ మరో 6 పరుగులు చేస్తే చాలు, కోహ్లీ రికార్డును అధిగమించి ముందుకు వెళ్తాడు. కేవలం కోహ్లీ మాత్రమే కాదు, ప్రస్తుత టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ రికార్డు కూడా వైభవ్ టార్గెట్‌లో ఉంది. గిల్ తన యూ19 వన్డే కెరీర్‌లో 1149 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఫామ్ చూస్తుంటే, రాబోయే అండర్-19 ప్రపంచ కప్‌లోనే ఈ మార్కును సులువుగా దాటే అవకాశం కనిపిస్తోంది.కేవలం 13 ఏళ్ల వయసులోనే యూత్ వన్డేల్లో సెంచరీ చేసిన రికార్డు వైభవ్ సొంతం.సిక్సర్ల కింగ్: యూత్ వన్డేల్లో అత్యధికంగా 80కి పైగా సిక్సర్లు బాదిన రికార్డు కూడా ఈ చిన్నారి ఆటగాడి ఖాతాలోనే ఉంది.రాబోయే యూ19 వరల్డ్ కప్‌లో వైభవ్ సూర్యవంశీ ఏ రేంజ్‌లో చెలరేగుతాడో అని క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. తన పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు నిద్రలేకుండా చేస్తున్న ఈ 'వండర్ కిడ్ణ భవిష్యత్తులో భారత సీనియర్ జట్టులో కూడా సంచలనం సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆయుష్ బదోనికి పిలుపు!

న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఆడుతున్న భారత్ జట్టులో మార్పులు చేర్పులు జరిగాయి. బౌలింగ్ చేస్తున్నప్పుడు గాయపడ్డ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆయుష్ బదోనీకి పిలుపునిచ్చారు. వన్డే సిరీస్‌లో భాగంగా వడోదరలో ఆదివారం జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వాషింగ్టన్ సుందర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతని స్థానంలో ఆయుష్ బదోనిని ప్రకటించింది. మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. దీంతో ఆ రెండు మ్యాచ్‌లకు వాషింగ్టన్ స్థానంలో బదోని ఆడనున్నాడు. నవరి 14, 18 తేదీల్లో భారత్, న్యూజిలాండ్ మధ్య రెండో, మూడో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. , వాషింగ్టన్ సుందర్ స్థానంలో భారత జట్టులో ఇప్పుడు బదోని చేరాడు. ఆయుష్ బదోని ఎవరు, అతను మొదటిసారిగా టీమ్ ఇండియా జట్టులోకి ఎందుకు ఎంపిక చేశారు. అలాంటి ఫెర్ఫార్మెనన్స్ యన ఏం చేశాడో ఇక్కడ తెలుసుకోండి. ఆయుష్ బదోని డిసెంబర్ 3, 1999న ఢిల్లీలో జన్మించాడు, అయితే అతను వాస్తవానికి ఉత్తరాఖండ్‌కు చెందినవాడు. అతని కుటుంబం దేవప్రయాగ్ బ్లాక్‌లోని చిన్న గ్రామం సిలోడ్‌కు చెందినది. వాస్తవానికి ఉత్తరాఖండ్‌కు చెందిన అతని కుటుంబం తరువాత ఢిల్లీకి షిఫ్ట్ అయ్యింది, దీని కారణంగా ఆయుష్ తన బాల్యాన్ని ఢిల్లీలోనే గడిపాడు. ఆయుష్ బదోనికి చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే చాలా ఇష్టం. 9 సంవత్సరాల వయస్సులోనే క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రాక్టీస్ ప్రారంభించాడు. కుమారుడి టాలెంట్ గుర్తించిన తండ్రి బదానిని సోనెట్ క్రికెట్ అకాడమీలో కోచింగ్ కోసం జాయిన్ చేశాడు. అప్పటి వరకు తండ్రి వద్దే శిక్షణ తీసుకున్నాడు. అంటే వాస్తవానికి అతని మొదటి కోచ్ అతని తండ్రి వివేక్ బదోని అయ్యారన్నమాట.




## సోఫీ షైన్‌తో శిఖర్ ధావన్ నిశ్చితార్థం!



భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన స్నేహితురాలు సోఫీ షైన్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. చాలా కాలంగా ఇద్దరూ ఒకరినొకరు డేట్ చేస్తున్నారు. మొదట్లో సీక్రెట్‌గా జరిగిన వ్యవహారాన్ని సోషల్ మీడియా ద్వారా అప్పుడప్పుడు వెల్లడిస్తూ వచ్చాడు. ఇప్పుడు ఏకంగా వారి నిశ్చితార్థం విషయాన్ని కూడా చెప్పేశారు. తన నిశ్చితార్థం ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ అభిమానులకు ఈ శుభవార్తను అందించాడు. సోఫీ కంటే ధావన్ 5 సంవత్సరాలు పెద్దవాడు. శిఖర్ ధావన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటోను షేర్ చేశాడు, ఇందులో శిఖర్, సోఫీ చేతిలో నిశ్చితార్థపు ఉంగరం ఉంది. శీర్షికలో, ధావన్ ఇలా రాశాడు, "నవ్వులు పంచుకోవడం నుంచి కలలను పంచుకోవడం వరకు, మా నిశ్చితార్థం కోసం వచ్చిన ప్రేమ, ఆశీర్వాదాలు, ప్రతి శుభాకాంక్షలకు నేను కృతజ్ఞుడను, ఎందుకంటే మేము కలిసి జీవించాలని నిర్ణయించుకున్నాము." అని రాసుకొచ్చాడు. సోఫీ ఐర్లాండ్‌కు చెందిన యువతి. ఆమె ఒక ప్రోడక్ట్ కన్సల్టెంట్. ప్రస్తుతం ఆమె అబుదాబిలోని ఒక కంపెనీలో సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ఆమె 1990లో జన్మించింది, ప్రస్తుతం ఆమె వయస్సు 36 సంవత్సరాలు. లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మార్కెటింగ్, మేనేజ్‌మెంట్‌లో చదువు పూర్తి చేసింది.2023లో శిఖర్ ధావన్‌కు చాలా ఇబ్బందికరమైన సమస్యలు వచ్చాయి. బ్యాడ్ టైం నడిచింది. మొదటి భార్య ఆయేషా ముఖర్జీ వివాదాలు సాగాయి. కలిసి జీవించలేమని గ్రహించి ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. కుమారుడికి దూరం కావడంతో శిఖర్ ధావన్ చాలా భావోద్వేగానికి లోనయ్యాడు. వాటిని ఏమాత్రం తనలో దాచుకోలేదు. వాటిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ తన ఆలోచనలు పంచు కుంటూ పోస్ట్‌లు పెట్టాడు. కట్ చేస్తే ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో ధావన్ సోఫీ షైన్‌తో కనిపిం చి అందరికీ షాక్ ఇచ్చాడు. ఈ టోర్నమెంట్‌కు పాకిస్తాన్ ఆతిథ్యం ఇచ్చింది. కానీ భారత్ ఆ దేశం వెళ్లలేదు. తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడింది. దుబాయ్‌లోని ఒక రెస్టారెంట్‌లో సోఫీ షైన్‌ను మొదటిసారి కలిసినట్లు ధావన్ చెప్పారు. ఆ రోజున కామోఫ్లాజ్ ట్రౌజర్స్, జాకెట్‌లో సోఫీ చాలా అందంగా కనిపించిందని క్రికెటర్ చెప్పాడు. మొదటి సమావేశం గురించి మాట్లాడుతూ, ధావన్ అందమైన ముఖం, అల్లరి కళ్ళతో ఆకర్షితుడైనట్లు సోఫీ చెప్పారు.నిశ్చితార్థం చేసుకున్న శిఖర్ ధావన్ సోఫీ షైన్ కలిసి ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు కూడా చేస్తున్నారు. ధావన్ అతనితో చాలా ఫన్నీ వీడియోలను షేర్ చేశాడు. వార్తల ప్రకారం, వచ్చే నెలలో శిఖర్ , సోఫీ వివాహం జరగనుంది.

## రిజ్వాన్‌కు భారీ అవమానం..

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో సోమవారం సిడ్నీ థండర్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. మెల్బోర్న్ రెనెగేడ్స్ తరపున ఆడుతున్న పాకిస్థాన్ స్టార్ మొహమ్మద్ రిజ్వాన్‌ను, అతని నెమ్మదైన బ్యాటింగ్ కారణంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ ఇన్నింగ్స్ మధ్యలోనే వెనక్కి పిలిపించారు. దీంతో బీబీఎల్ చరిత్రలో 'రిటైర్డ్ అవుట్ణ అయిన తొలి విదేశీ ఆటగాడిగా రిజ్వాన్ నిలిచాడు.సిడ్నీ థండర్‌తో జరిగిన ఈ పోరులో మెల్బోర్న్ రెనెగేడ్స్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన మొహమ్మద్ రిజ్వాన్ క్రీజులో పాతుకుపోయినప్పటికీ, ఆశించిన స్థాయిలో పరుగులు రాబట్టలేకపోయాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో భారీ షాట్లు ఆడాల్సిన సమయంలో రిజ్వాన్ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఆయన 23 బంతుల్లో కేవలం 26 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్సర్) మాత్రమే చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 113 దగ్గరే ఆగిపోవడంతో, స్కోరు బోర్డు వేగం తగ్గింది.ఇన్నింగ్స్ 18 ఓవర్లు ముగిసే సమయానికి మెల్బోర్న్ జట్టు 154/5 స్కోరుతో ఉంది. ఇన్నింగ్స్ ముగియడానికి ఇంకా 12 బంతులు మాత్రమే మిగిలి ఉండటంతో, భారీ హిట్టర్లు అవసరమని కెప్టెన్ విల్ సదర్లాండ్ భావించారు. డగౌట్ నుంచి సిగ్నల్ రావడంతో, రిజ్వాన్ ఎటువంటి గాయం లేకపోయినప్పటికీ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారం దీనిని 'రిటైర్డ్ అవుట్ణగా పరిగణిస్తారు.రిజ్వాన్ స్థానంలో స్వయంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ క్రీజులోకి వచ్చాడు. అయితే ఈ మాస్టర్ ప్లాన్ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సదర్లాండ్ ఎదుర్కొన్న మొదటి బంతికే రన్ అవుట్ అయి పెవిలియన్ చేరాడు. చివరి రెండు ఓవర్లలో రెనెగేడ్స్ జట్టు కేవలం 16 పరుగులు మాత్రమే జోడించగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. పాక్ ఆల్ రౌండర్ హసన్ ఖాన్ (31 బంతుల్లో 46) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.ఈ సీజన్‌లో మొహమ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశాజనకంగా ఉంది.



# కథ చిన్నదే అయినా..కథనం అద్భుతం

## ప్రేక్షకులను సరదా పట్టించిన మనశంకర వరప్రసాద్

సాధారణంగా చిరంజీవి సినిమా అంటే .ఓష్...దానికి తోడు ప్రత్యేక పాత్రలో వెంకటేశ్ తోడయ్యాడు. ఇంకేముందీ.. అంచనాలు అంబరాన్ని తాకాయి. విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకుడు కావడంతో విజయం తథ్యం అని జనాలంతా ఫిక్సయిపోయారు. ఇంతటి పాజిటివ్ వాతావరణం మధ్య ఎట్టకేలకు సోమవారం 'మన శంకర వరప్రసాద్‌గారు' సంక్రాంతికి వచ్చేశారు. కథలోకి వెళితే... కేంద్రమంత్రి శర్మ(శరత్ సక్సేనా)కు 'నిన్ను చంపేస్తున్నాం' అంటూ ఓ హంతకుల గ్యాంగ్ నుంచి బెదిరింపు కాల్ రావడం.. ఆయన దగ్గర పనిచేస్తున్న నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్‌వరప్రసాద్(చిరంజీవి) ఆ గ్యాంగ్‌ని తుదముట్టించడంతో కథ మొదలవుతుంది. శంకర్‌వరప్రసాద్‌ని శర్మ తన కుటుంబ సభ్యుడిగా చూసుకుంటూ ఉంటాడు. ఎప్పుడూ సరదాగా ఉండే శంకరప్రసాద్ మనసులో ఏదో బాధ ఉన్నదని గ్రహించిన శర్మ.. ఓ రోజు శంకరప్రసాద్‌ని కారణం అడుగుతాడు. భార్యతో విడిపోవడం.. కన్నబిడ్డలకు దూరం కావడం.. ఇవే శంకర వరప్రసాద్ బాధకు కారణాలని శర్మకు అర్థమవుతుంది. అందుకే ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న పిల్లల్ని కలుసుకునే ఏర్పాటు చేస్తాడు శర్మ. ఆ స్కూల్‌లో పీఈటీగా జాయిన్ అయిన శంకర వరప్రసాద్.. తన పిల్లలకు ఎలా చేరువయ్యాడు? అసలు శంకరప్రసాద్ భార్యతో విడిపోవడానికి కారణం ఏంటి? చివరకు ఆ కుటుంబం ఎలా కలిసింది? అనే ప్రశ్నలకు సమాధానమే మిగతా కథకథగా చెప్పుకుంటే పెద్దగా కథేం కాదు. కానీ ఉన్న కథను క్యూట్‌గా.. ఎక్కడా అనవసరపు పాత్రలు కానీ, సన్నివేశాలు



కానీ లేకుండా అర్థవంతంగా నడిపాడు దర్శకుడు అనిల్ రావిపూడి. సాధారణంగా ఇలాంటి కథలకు లాజిక్కులు వెతక్కూడదు. ఈ సినిమాలో కూడా కొన్ని లాజిక్ లేని విషయాలున్నా అవి ఆడియన్స్‌ని అంతగా ఇబ్బంది పెట్టవ్. అపార్థం చేసుకొని విడిపోయిన భార్యకు తానేంటో అర్థం కావాలని తపించే భర్త కథ ఇది. దూరమైన బిడ్డలను అక్కున చేర్చుకోవాలని తహతహలాగే ఓ తండ్రి కథ ఇది. ఈ కథ చుట్టూ వినోదాన్ని మేళవించి జనరంజకంగా మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి. ప్రధాన పాత్రల మధ్య ఏర్పాడే ఆయా పరిస్థితుల నుంచి పుట్టే కామెడీనే ఈ సినిమాలో ఆద్యంతం కనిపిస్తుంది. సిట్యువేషనల్ కామెడీ కావడంతో సినిమా ఎక్కడా విసుగు రాలేదు. ప్రథమార్థం పాత్రల పరిచయాలు, హీరోహీరోయిన్లు కలవడం, విడిపోవడం, దానికి సంబంధించిన పరిస్థితుల నేపథ్యంలో సాగింది. సమస్యలు సీరియస్‌వే అయినా.. చెప్పడం మాత్రం వినోదంగా చెప్పాడు. ఈ కథలో విలన్ పాత్ర గురించి ప్రత్యేకించి చెప్పాలి. చిరంజీవి సినిమాల్లో విలన్ అంటే అత్యంత శక్తిమంతుడిగా, ప్రమాదకారిగా కనిపిస్తాడు. కానీ ఈ సినిమాలో ప్రధాన విలన్ ఓ కామన్ మ్యాన్ కావడం విశేషం. అతను విలన్‌గా మారే పరిస్థితులు కూడా లాజికల్‌గానే అనిపిస్తాయి. అసలు విలన్ కామన్ మ్యాన్ అవ్వడం వల్లే ఈ కథలో ఆసక్తి ఇంకాస్త పెరిగిందనాలి.ద్వితీయార్థం కొంతభాగం కాస్త సీరియస్ వేలో సాగినా.. చివరి 20 నిమిషాలు వెంకటేశ్ ఎంట్రీతో సినిమా మళ్లీ వినోదంవైపు టర్న్ తీసుకున్నది. వెంకీగౌడాగా తెరపై వెంకటేశ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా ఆయన ఉన్నంతవరకూ తెరపై అందర్నీ డామినేట్ చేశారు. తెరపై చిరంజీవి, వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో సందడి చేయడం.. అభిమానులకే కాదు, సగటు ప్రేక్షకుడికి కూడా కన్నుల పండుగ అనిపించింది. శంకరవరప్రసాద్‌గా చిరంజీవి అభినయం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటి పాత్రలు ఆయన కేక్‌వాక్. ఎప్పటిలాగే తనదైన యాక్షన్, కామెడీ, ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు చిరంజీవి. సరదాగా ఉన్నప్పుడు 'చంటాబ్బాయి'ని గుర్తు చేస్తూ.. అవసరమైనప్పుడు రౌడీ అల్లుడ్నీ, ఘరనామొగుడ్నీ యాదికి తెస్తూ.. పాటల్లో 'కొండవీటి దొంగ'ను.. యాక్షన్‌లో 'గ్యాంగ్ లీడర్'ని గుర్తు చేస్తూ వింటేజ్ మెగాస్టార్ తెరపై సాక్షాత్కరించారని చెప్పక తప్పదు. ఇక ఇందులో చిరంజీవికి సమానమైన పాత్ర నయనతారది. ఆ పాత్రలో ఉండే దర్పం, అభిజాత్యాన్ని అద్భుతంగా పలికించింది నయనతార. ఆమె చేయడం వల్ల ఆ పాత్రకు నిండుదనం వచ్చిందని చెప్పొచ్చు. ఇక సచిన్ ఖేడేకర్‌ది ఇందులో కీలకమైన పాత్ర. ఎప్పటిలాగే తనదైన అభినయంతో ఆయన ఆకట్టుకున్నారు. మిగతా నటీనటులంతా తమదైన పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇక చివరిగా వెంకటేశ్ చివరి 20 నిమిషాలు ఆయన సినిమాలో కనిపిస్తారు. అప్పటివరకూ ఓ స్థాయిలో నడిచిన సినిమాను తన రాకతో పరుగులు పెట్టించాడు వెంకటేశ్. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ నిజంగా సూపర్బ్. చిరంజీవి, వెంకటేశ్ పాత్రల్నీ ఆయన ట్యాకిల్ చేసిన తీరు మాత్రం నిజంగా అభినందనీయం. ఇక ఈ సినిమా ప్రధాన బలాల్లో భీమ్స్ సంగీతం ఒకటి. ప్రతి పాటా జనాలకు నచ్చింది. నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకునేలా ఉంది. సమొత్తంగా ఆద్యంతం తనదైన కామెడీతో గిలిగింతలు పెడుతూ.. అక్కడక్కడ ఎమోషన్స్‌తో మనసుల్ని గిల్లుతూ, అవసరమైన చోటా మెగాస్టార్ గ్రేస్‌ని నేటి తరానికి పరిచయం చేస్తూ, అభిమానులకు వింటేజ్ మెగాస్టార్‌ని గుర్తు చేస్తూ.. అద్భుతంగా సినిమాను మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి.



## నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు

విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

-------------

## సంక్రాంతికి రొమాంటిక్ టచ్ ఇస్తున్న రవితేజ!




రవితేజ తన సినిమాల విషయంలో ఎంత మాత్రం గ్యాప్ రానీయడు. అనుకోకుండా ఒక్కోసారి లెక్క తప్పడం వలన, ప్రాజెక్టులు ఆలస్యమవుతూ ఉంటాయే తప్ప, తానుగా ఆలస్యం చేయడమనేది తనకి ఎంతమాత్రం అలవాటు లేని పని. నాన్చడం ఆయనకి ఎంత మాత్రం ఇష్టం ఉండదు. అందువల్లనే ఆయన నుంచి చకచకా సినిమాలు వచ్చేస్తూ ఉంటాయి. అలా ఈ సంక్రాంతికి వస్తున్న సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 13వ తేదీన విడుదల కానుంది. రవితేజ కథనాయకుడిగా నటించిన ఈ సినిమాలో, కథనాయికలుగా ఆషికా రంగనాథ్ – డింపుల్ హయతి అలరించనున్నారు. ఈ ఇద్దరితో కలిసి రవితేజ చేసే రొమాన్స్, ఫ్యామిలీ ఆడియన్స్ కి నచ్చేలా కామెడీ టచ్ తో నడుస్తుందని అంటున్నారు. డింపుల్ కి ఉన్న హాట్ ఇమేజ్ .. ఆషికకి గల ఫాలోయింగ్ ఈ సినిమాకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ల ద్వారా మంచి మార్కులు కొట్టేసిన కిశోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకత్వం వహించడం విశేషం. 'నా సామిరంగ' సినిమాలో నాగార్జున సరసన గ్లామర్ పరంగా సందడి చేసిన ఆషికా రంగనాథ్ ఆ తరువాత చేసిన సినిమా ఇది. భార్యకీ .. ప్రియురాలికి మధ్యలో నలిగిపోయే పాత్రలో రవితేజ నటన, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అంటున్నారు. సంక్రాంతి సినిమా నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని రకాల అంశాలు ఈ సినిమాలో ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరి ఈ సంక్రాంతి బరిలో ఈ సినిమా ఏ స్థాయిలో సందడి చేస్తుందో.




## ఆ పాత్రకు ఒక మొండితనం ఉంది...

### : శోభిత ధూళిపాళ్ల

ప్రముఖ నటి శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా క్రైమ్ సస్పెన్స్ డ్రామా 'చీకటిలో'. ఈ చిత్రంలో ఆమె సంధ్య అనే పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానున్న నేపథ్యంలో, శోభిత తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సంధ్య పాత్రలో నటించడం ఒక అద్భుతమైన అనుభవం అని ఆమె పేర్కొన్నారు.తన పాత్ర గురించి వివరిస్తూ, "ఆమె ఒక ముక్కుసూటి అమ్మాయి. స్వతంత్రంగా ఆలోచిస్తుంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన నమ్మకాలకు కట్టుబడి ఉంటుంది. ఆమె నిర్ణయాల వెనుక ఒక ప్రత్యేకమైన మొండితనం, దానికి ఒక చరిత్ర కూడా ఉంది" అని శోభిత తెలిపారు. హైదరాబాద్ వీధులు, ఇతర తెలుగు ప్రాంతాల సాంస్కృతిక నేపథ్యం ఉన్న పాత్ర కావడం వల్ల, అందులో సులభంగా ఒదిగిపోగలిగానని ఆమె చెప్పారు."ప్రైమ్ ఒరిజినల్ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఎంతో ప్రత్యేకమైనది. 'మేడ్ ఇన్ హెవెన్' నుంచి 'చీకటిలో' వరకు నా ప్రయాణం స్ఫూర్తిదాయకంగా సాగింది. జనవరి 23న ప్రైమ్ వీడియోలో సినిమా విడుదలయ్యాక, సంధ్యగా నాలోని మరో కోణాన్ని ప్రేక్షకులు చూస్తారు" అని శోభిత ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్ నేపథ్యంలో సాగే ఈ కథలో, నిజాలను వెలికితీసే క్రమంలో సంధ్య అనే ట్రూ క్రైమ్ పాడ్‌కాస్టర్ నగరంలోని కొన్ని చీకటి రహస్యాలను ఎలా ఎదుర్కొందనేది చూపిస్తారు. ఈ చిత్రంలో విశ్వదేవ్ రాచకొండ హీరోగా నటించగా, చైతన్య విశాలాక్షి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డి. సురేష్ బాబు నిర్మించారు. ఈ చిత్రం జనవరి 23 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



## రాజాసాబ్ మూడ్రోజుల వసూళ్ళు183 కోట్ల గ్రాస్

మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన 'ది రాజాసాబ్' సినిమా సోషియో ఫాంటసీ డ్రామాగా రూపొందింది. మైండ్ గేమ్ ఛాలెంజింగ్‌గా వచ్చిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లో సందడి చేస్తోంది. నైజాం ప్రీమియర్స్ పరంగా కాస్త దెబ్బ పడిన ఓవరాల్ మాత్రం సాలిడ్ స్టార్టప్ అందుకుంది రాజాసాబ్. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 112 కోట్లు గ్రాస్ వసూలు చేసింది. దీంతో.. ప్రభాస్ కెరీర్లో వంద కోట్ల ఓపెనింగ్స్ రాబట్టిన 6వ సినిమాగా రాజాసాబ్ రికార్డ్ నమోదు చేసింది. మిక్స్ టాక్ వచ్చిన సరే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్నాడు రాజాసాబ్. ఇక ఈ సినిమా ఫస్ట్ వీక్ రన్ ఫినిష్ చేసుకుంది. రిలీజ్ అయిన మూడు రోజులకు గాను రూ. 183 కోట్ల గ్రాస్ రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక నేటి నుండి వరుస సెలవలు కావడంతో బుకింగ్స్ లో జోరు చూపిస్తూ ఈ రోజు ముగిసేనాటికి రూ. 200 కోట్ల మార్క్ అందుకుంటుందనీ ట్రేడ్ అంచనా వేస్తుంది.

